జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 29 డిసెంబర్ 2025 పేజీలు : 14


2 లో..



చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్ కు ప్రతిష్ఠాత్మక 'లైమ్ లైట్' అవార్డు

# ఆడబిడ్డ చదువు ఇంటికి వెలుగు

## ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట - మంత్రి కోమటిరెడ్డి

**మిర్యాలగూడ, డిసెంబర్ 28,( ప్రజాజ్యోతి ):**

ఆడబిడ్డ చదువు ఇంటికి వెలుగు అని అన్నారు రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం భవనాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తుందన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ బాలిక ...మిగతా 2లో



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసిన బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

ప్రజాజ్యోతి (డిసెంబర్ 29): వలిగొండలో ఈరోజు నూతనంగా ఎన్నికైన బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ గెలిచిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఆది మహావిష్ణు బ్రహ్మోత్సవాలు

# నేటి నుంచి ప్రారంభం

- 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనం 2





2

## వలిగొండ కాటపల్లి రోడ్డు పనులను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# నూతన సర్పంచ్‌కు షాక్

## 4లక్షల విలువైన కొత్త ఇంటి నిర్మాణ సామాగ్రి ఎత్తుకెళ్లిన దుండగులు

మిర్యాలగూడ,డిసెంబర్ 28,(ప్రజాజ్యోతి ): దామరచర్ల మండలంలోని పుట్టలగడ్డ తండా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అంగోత్ లలిత హాతీరామ్ కు గుర్తుతెలియని దుండగులు షాక్ ఇచ్చారు. నూతన ఇంటి నిర్మాణం కోసం తీసుకువచ్చిన నాలుగు లక్షల విలువైన సామాగ్రిని అపహరించుకుపోయారు. బాధితులు సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ దామరచర్ల మండల కేంద్రంలో నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టామని, ఇంటి నిర్మాణం కోసం తీసుకువచ్చిన శుంగారు నాలుగు లక్షల విలువైన విద్యుత్ పరికరాలు, లిఫ్ట్ నిర్మాణం కోసం తీసుకువచ్చిన వైర్బండిల్స్, పెయింటింగ్ డబ్బాలు తదితర సామాగ్రి భవనంలో ఓ రూమ్ లో ఉంచి తాళం వేసి ఈ నెల 21న స్వగ్రామానికి వెళ్ళామని, తిరిగి 28న వచ్చి చూడగా తాళం పగలగొట్టబడి ఉందని, సామాగ్రి మాయమైనట్లు తెలిపారు. సమీప ప్రాంతంలో వెతికిన లేకపోవడంతో గుర్తుతెలియని దుండగులు అపహరించుకు పోయారని తెలిపారు. ఈ విషయంపై వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్ కు ప్రతిష్ఠాత్మక 'లైమ్ లైట్' అవార్డు





**కోదాడ టౌన్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. విజయవాడలోని బెంజ్ సర్కిల్ లో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఆమెకు 'లైమ్ లైట్' అవార్డును ప్రదానం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని 200 మంది ఎన్జీవో మహిళా ప్రతినిధులపై నిర్వహించిన ఆన్లైన్ ఓటింగ్‌లో ప్రవీణ 5,829 ఓట్లు సాధించి, ఆరో స్థానంలో నిలిచారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసగుప్త చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. మెమెంటో, ప్రశంసాపత్రంతో పాటు గిఫ్ట్ హానర్ తో నిర్వాహకులు ఆమెను ఘనంగా సన్మానించారు.అవార్డ్ పొందిన ప్రవీణ రాజశేఖర్ ను సూర్యాపేట జిల్లా వైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరావు , కోదాడ పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు , వర్తకసంఘం అధ్యక్షులు మేళ్ళచెరువు కిషోర్, వాసవి క్లబ్ మాజీ గవర్నర్ వంగవీటి గురునాధం , మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, అవోప అధ్యక్షులు కందిబండ వెంకటేశ్వరావు,స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కిట్స్ చైర్మన్ నీలా సత్యనారాయణ తదితరులు అభినందించారు.

# ఆడబిడ్డ చదువు ఇంటికి వెలుగు





## ప్రజా ప్రభుత్వం లో విద్యకు పెద్దపీట

### - మంత్రి కోమటిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలతో విద్యాలయాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు విద్యాలయానికి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే సంక్షేమానికి మారుపేరని, విద్యాభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి ఈ ఓ బిక్షపతి, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ ఆది మహావిష్ణు బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం

**- 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనం**

**చౌటుప్పల్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడు, స్వయంభూ భూదేవి%-%శ్రీదేవి సహిత శ్రీ ఆది మహావిష్ణు దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. రంగురంగుల విద్యుద్దీపాలతో ఆలయ ప్రాంగణం కళకళలాడుతుండగా, ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు మరింత శోభను సంతరించుకోనున్నాయి. మూడు రోజుల పాటు ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు.

**- తొలిరోజు యాగశాల ప్రవేశంతో ఆరంభం**

సోమవారం ఉదయం 10 గంటలకు యాగశాల ప్రవేశం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యావాచనము, ఆచార్యాది ఋత్విక్ కరణము, పంచగవ్య ప్రాశనము, మంటపారాధన, అగ్ని ప్రతిష్ఠ, మంటప దేవత హవనములు, క్షేత్రపాలక దాసాంజనేయ అభిషేకం, షోడశోపచార పూజ, మహానివేదన నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి ధ్వజారోహణం, సుదర్శన మహాయాగం జరగనున్నాయి.

**- 30న ముక్కోటి ఏకాదశికి వైకుంఠ ద్వార దర్శనం**

మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున మూలస్వామి, ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 5.30 గంటల నుంచి 11 గంటల వరకు ఉత్తరద్వార (వైకుంఠ ద్వార) దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. ఉదయం 11.30 గంటల నుంచి అభిజిత్ ముహూర్తమున శ్రీదేవి, భూదేవి సమేత ఆది మహావిష్ణువు కళ్యాణం ఘనంగా నిర్వహించి, అనంతరం మహాప్రసాద వితరణ చేపడతారు. మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారి సేవ, సాయంత్రం 5 గంటల నుంచి విష్ణు సహస్రనామ హవనం, రుద్ర హవనం జరుగనున్నాయి.



**- 31 శాంతి హవనంతో బ్రహ్మోత్సవాలకు ముగింపు**

బుధవారం ఉదయం 9 గంటల నుంచి లోకకళ్యాణార్థం శాంతి హవనం, మహాపూర్ణాహుతి, చక్రతీర్థం (అవబృథ స్నానం), స్వామివారి సదస్యం (సభ), మంగళాశాసనములు, ద్వాదశి పారణము నిర్వహించనున్నారు. - విద్యుద్దీపాలు, పూలతోరణాలతో ఆలయం శోభాయమానంబ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రధాన ఆలయం, మండపాలు, ముఖద్వారాలు, గోపురాన్ని విద్యుద్దీపాలు, వివిధ రకాల పూలమాలలు, అరటి, మామిడి తోరణాలతో సుందరంగా అలంకరిస్తున్నారు. ఈ నెల 30న నిర్వహించే తిరుకల్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి- పుష్పలత దంపతులు స్వామివారిని దర్శించి, స్వామి%-%అమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు చైర్మన్ వెల్లడించారు.

# వలిగొండ కాటపల్లి రోడ్డు పనులను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**వలిగొండ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

వలిగొండ మండలం కేంద్రం నుండి సుంకిశాల మీదగా కాటేపల్లి వరకు నూతన డబుల్ రోడ్డు పనులను ప్రారంభించిన రోడ్డు భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వలిగొండ నుంచి కాటేపల్లి వరకు 49.50 కోట్ల రూపాయల తో నిర్మించనున్న రోడ్డు నిర్మాణం చేశాం అని అన్నాడు. భువనగిరి- చిట్యాల రోడ్డు 180 కోట్లతో త్వరలో ప్రారంభం చేస్తాం అని తెలిపాడు.గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోలేదు ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపడుతున్నారు.ఈ రహదారి ద్వారా ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని,గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేయడమే ప్రభుత్వ ల లక్ష్యమని అన్నారు. ఆ దిశగా ఈ రహదారి కీలక పాత్ర పోషించనుంది.నాణ్యమైన రహదారులు %-% సమగ్ర అభివృద్ధి అనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని,ప్రతి గ్రామం అభివృద్ధితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నాం.కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,ఎన్ఆర్ఐ పైళ్ళ మల్లారెడ్డి ,ప్రజాప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన సర్పంచ్.



నాగారం డిసెంబర్ 28 ప్రజా జ్యోతి.

నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉయ్యాల జాన్ వెస్లీ కడారు కొమురయ్యల కుటుంబాలను సర్పంచ్ గండమల లక్ష్మయ్య ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల కుటుంబాలకు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

నాగారం డిసెంబర్ 28 ప్రజా జ్యోతి.

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో నాగారం బంగ్లా లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య మాట్లాడుతూ 1885 నా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది అని అన్నారు. నాడు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుందని అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్నీ ఇచ్చిన పార్టీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన పోరాడే పార్టీ అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం ముఖ్యమంత్రి రేవంత్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుబిక్షమైన ప్రజా పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి కన్నె బోయిన వెంకట బిక్షం నాతి వీరమల్లు యలమకంటి సోమయ్య పంది శ్రీను ముకుందరెడ్డి గంగి బిక్షం చిప్పలపెల్లి మధు సోషల్



మీడియా నియోజక వర్గ కో ఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు మోహన రెడ్డి దశరథ వెంకటయ్య యాదగిరి సర్పంచులు బుక్క శ్రీనివాస్ బయ్యం సుజాత వెంకన్న కమటం సునీత శ్రీను నాయకులు చిత్తలూరి ఎల్లయ్య నాతి శ్రీను ఉప్పలయ్య పరుషరాములు సైదులు యాకూబ్ వెంకన్న ఆంజనేయులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ**

**కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం**

**పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి**

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు**

కోదాడ టౌన్,డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ పార్టీ తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ









చైర్మన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు లు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 22వ వార్డు సాయి నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తూణం కృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించి అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు దేశంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైంది అన్నారు. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టిన పరిశ్రమలు పెట్టిన బ్యాంకులను జాతీయం చేసిన రైతులకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ మతతత్వంతో దేవుళ్ళ పేరిట రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి నాయకులకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, సీనియర్ తూనం కృష్ణ, పత్తిపాక జనార్ధన్, బాబా, సుందరి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ రెడ్డి, గద్దె రఘు, రాణబోతు సత్యనారాయణ రెడ్డి, వీరబాబు, నవీన్, గోపి రెడ్డి, చల్మారెడ్డి, ఉప్పు నవీన్, వీరారెడ్డి,స్వాతి,ఇందిరా,బోధ సత్యనారాయణరెడ్డి,
వెంకట్రావు,సైదులు, భాగం కోటయ్య, కర్ణ గారు తదితరులు పాల్గొన్నారు.

# 141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

కొండ మల్లేపల్లి, డిశంబర్ 28,(ప్రజాజ్యోతి):

141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గారి ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమం కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన రెడ్డి గారి అధ్యక్షతన జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రస్తుత మండల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు,మాజీ పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణు రెడ్డి గారు హాజరై, పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి ప్రజా సంక్షేమ పాలన వరకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ, నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,



మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఐక్యతతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మూడున్నర కోట్లతో ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం

**కోదాడ టౌన్,డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ భరోసా పథకంతో మూడున్నర కోట్ల రూపాయలతో ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు అండగా నిలిచామని తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో థి కోదాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో వారు పాల్గొని







మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అందరం ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించుకోగలమని తెలిపారు. వేగంగా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు క్రియేటివిటీ స్కిల్స్ ను పెంచుకొని వృత్తిలో రాణించాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావులు మాట్లాడుతూ కోదాడలో ఫోటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వపరంగా ఫోటోగ్రాఫర్లకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు వనపర్తి వర్మ, ప్రధాన కార్యదర్శి కరీశ స్వామి, కోశాధికారి నక్క సురేష్ బాబు తదితర కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలు,గౌరవ అధ్యక్షులు బొమ్మల వెంకన్న, జూలూరు బసవయ్య, జెమిని నరేష్, పిల్లుట్ల వెంకట్, కలర్ ల్యాబ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ వినూత్న ప్రచారం

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## వ్యవసాయ కూలీలతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు వినూత్న ప్రచారం



**కోదాడ టౌన్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూర్యాపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ వినూత్న ప్రచారం చేస్తున్నారు. ఆదివారం అనంతగిరి మండల కేంద్రంలో వ్యవసాయ పొలాల్లో పనిచేస్తున్న మహిళలు, కూలీలతో మైక్ పెట్టుకుని అమ్మలారా, అక్కలారా అంటూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్ధాలను వివరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పట్ల ఎల్లవేళలా ఒక కంట కనిపెట్టుకొని ఉండాలన్నారు.ముఖ్యంగా యువత గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టి ఉన్నత విద్యలు అభ్యసించి తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే తాను సమాజాన్ని చైతన్య పరచడానికి తన వంతుగా సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా సెలవు దినాల్లో యువత సక్రమ మార్గంలో నడిచేందుకు మెరుగైన సమాజం నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

# సర్పంచులకు వార్డు మెంబర్లకు జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం

నార్కట్ పల్లి డిసెంబర్ 28( ప్రజా జ్యోతి ): నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో పద్మశాలి అన్నదాన సత్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ డిసిసి అధ్యక్షులు ఉన్నపున కైలాస నేత విచ్చేసినందుకు గజమాలతో సన్మానించారు. అంతకుముందు కైలాసనేతో మాట్లాడుతూ..పద్మశాలి కులస్తులు ఏ పార్టీతో గెలిచిన ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తామని గ్రామంలో మంచి పనులు చేయాలని ఆయన అన్నారు. సర్పంచులకు వార్డ్ మెంబర్లకు ఉప సర్పంచ్ లకు ఎలాంటి ఇబ్బంది జరిగిన నాకు ఒక్క మాట చెప్పిన దాని త్వరగా తీరుస్తానని ఆయన అన్నారు.అనంతరం కైలాసనేత జిల్లాలోని పద్మశాలి సర్పంచ్లను, ఉపసర్పంచ్లను, వార్డు సభ్యులను, ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన పద్మశాలి



నేతలకు భోజనం ఏర్పాటు చేయడం అయినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమరవత్తుకు మురళి నేత.నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పుట్టపర్తిలో సత్యనారాయణ నేత. నార్కెట్ పల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి రమేష్ నేత. నార్కట్ పల్లి మండల యువజన సంఘం నాయకుడు చెరుపెల్లి రఘుపతి. నార్కట్ పల్లి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గర్దాసు వెంకటేశ్వర్లు. కోట నరేష్. గర్దాసు కేశవులు. పెండెం వెంకన్న. పెండెం కృష్ణమూర్తి.నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం: గాంధీ పేరు తొలగింపు పై కాంగ్రెస్ నిరసన

**నార్కట్ పల్లి, డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించి, వి బి జి రాంజీ “ పేరుతో కేంద్ర కొత్త చట్టం తీసుకు వచ్చిందని ఆరోపిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగించడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, పుల్లెంల అచ్చాలు గౌడ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, మాదాసు నరసింహా, ఎండి యాసీన్ అలీ, తిరుగుడు రవి యాదవ్, పాల్గొన్నారు.



# గిన్నిస్ రికార్డు సాధించిన నాట్యగురు తిరుపతి స్వామి బృందం

**కోదాడ టౌన్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

కోదాడ, శ్రీ తన్వి నటరాజ్ నృత్య పాఠశాల నిర్వాహకుడు నాట్యగురు తిరుపతి స్వామి తన పది మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఈ రికార్డును సాధించారు. రికార్డులు సాధించిన విద్యార్థులు కుసుమ, హరిత, ఆధ్య, రక్షిత, అన్షి, మేఘన, తన్వి,దర్శిక, ద్యుతి, ఉద్వీత పిల్లలతో పాటు, తల్లిదండ్రులు తమ పిల్లలు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం గొప్ప విషయమని ఇది కోదాడ పట్టణానికి ఎంతో గర్వకారణమని అన్నారు. పిల్లలకు నృత్యంలో ఇంత అద్భుతంగా శిక్షణ ఇచ్చినందుకు నాట్యగురువు తిరుపతి స్వామికి వారు తమ కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గరిడేపల్లి,డిసెంబర్ 28,(ప్రజా జ్యోతి) :

మండల కేంద్రమైన గరిడేపల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఎదుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



పైడిమర్రి రంగనాథ్, గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య,మేకపోతుల అఖిల్,ఉప సర్పంచ్ మాతంగి సంజీవ,సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నర్సిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కానుగు హుస్సేన్ గరిడేపల్లి మండల వాణిజ్య సెల్ అధ్యక్షుడు ఓరుగంటి వీరస్వామి, గట్టికొప్పుల లక్ష్మారెడ్డి,గట్టికొప్పుల కృష్ణారెడ్డి,పెండెం కాశయ్య,వార్డు సభ్యులు కర్నే అరుణ లక్ష్మీ నారాయణ,మచ్చ హుస్సేన్,మచ్చ నగేష్,మచ్చ శీను,గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ కి ఘన సన్మానం

గరిడేపల్లిడిసెంబర్ 28, (ప్రజాజ్యోతి) :

మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నికైన గుండు రామాంజి గౌడ్ ని పంచాయతీ ఆవరణలో 1992 10వ తరగతి బ్యాచ్ ఓల్డ్ స్టూడెంట్స్ ఆదివారం ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ రామాంజిగౌడ్ గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని కోరారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రామాంజిగౌడ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో గ్రామ




అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతయ్య,అందె సత్యం,మాజీ ఎంపీటీసీ కుక్కడపు గురవయ్య గౌడ్,మేకల సత్యనారాయణ,కడప భాస్కర్, ముస్తఫా,సతీష్,వీర నిర్మల,శారద,మంగమ్మ,నరసయ్య,నరసింహచారి,యాదగిరి రెడ్డి, నారాయణ,నాగయ్య,అంజయ్య,శ్రీను,కోటయ్య, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ సైదులు

గరిడేపల్లి,డిసెంబర్ 28,(ప్రజా జ్యోతి) :



జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని గరిడేపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆదివారం నిర్వహించిన మండల విలేకరుల సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కొండా సైదులు గౌడ్,ప్రధాన కార్యదర్శిగా ఎల్లావుల వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు మాట్లాడుతూ మండలం లో అర్హులైన విలేకరులైన అందరికీ ఇళ్ల స్థలాలను పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మండల స్థాయిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరూ పారదర్శకంగా పనిచేయాలని ఆయన కోరారు. జర్నలిస్టులకు ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గరిడేపల్లి మండలంలో రిజిస్టర్ అయిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా తనను ఆరవ సారి ఎన్నుకోవడం పట్ల తోటి జర్నలిస్టుల మిత్రులందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అధికారులు,ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమన్వయంగా పనిచేస్తూ జర్నలిస్టుల అభివృద్ధికి తోడ్పడతానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. నైతిక విలువలకు ప్రాధాన్యత నిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు స్థానిక జర్నలిస్టుల మిత్రుల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచిన జర్నలిస్టులందరూ ప్రజల సమస్యల పట్ల స్పందించి పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని కోరారు. తనని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించిన మిత్రులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ జర్నలిస్టులు ముచ్చర్ల గోపాలకృష్ణ (జీటీ వార్త),మేకపోతుల వెంకటేశ్వర్లు గౌడ్ (సాక్షి), తాటికొండ లక్ష్మణ్ (నమస్తే తెలంగాణ),కుక్కడపు గురవయ్య గౌడ్ (ఆంధ్రప్రభ),వాగంటి వీరయ్య (ఆంధ్రజ్యోతి),కొలిపాక జగదీష్ (వెలుగు),ఎల్లావుల వెంకటేష్ (నవతెలంగాణ),సంద్ర శివ (దిశ), వల్లప దాసు జోష్ (ప్రజా పక్షం), మేకపోతుల శేఖర్ గౌడ్ (క్యా న్యూస్),కుర్ర గోపి (ప్రజా జ్యోతి) తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

హాలియా,డిసెంబర్28(ప్రజా జ్యోతి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ1885 న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది అని అన్నారు. నాడు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ అని కొనియాడారు. పేదల పక్షాన నిలబడి పోరాడే పార్టీ అని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం ముఖ్యమంత్రి రేవంత్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుభిక్షమైన ప్రజా పాలన నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు



మజహర్ మొహినుద్దీన్,పాంపాటి శ్రీనివాసులు,మిట్టపల్లి వాసులు, పొదిలకృష్ణ,సర్పంచ్ మదన్ రెడ్డి,నేర్మటి వెంకట్ రెడ్డి,పగడాల నాగరాజు యాదవ్,తక్కెళ్ళపల్లి సైదులు,నకిరేకంటి సైదులు మాదిగ,గార్లపాటి గోవర్ధన్,గడ్డం రమణయ్య,వర్కాల శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్,ఎడవల్లి రంజిత్, శ్రీనివాస్,యేసు రాజు,కొండల్, ఆనంద్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ కి సన్మానం

ఆలేరు డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఆకుల శ్రీనివాస్ ముదిరాజును శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు అనంతరం షీల్డ్ బహుకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలక్షన్లో ముదిరాజు బిడ్డలు అధిక సంఖ్యలో పోటీ చేసి గెలుపొందాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానాలలో ముదిరాజులు పోటీ చేసి సత్తా చాటాలన్నారు.



# మోటకొండూరు మండల సర్పంచుల పోరం అధ్యక్షుడిగా వెంకట్ రెడ్డి

ఆలేరు డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కొండాపూర్ సర్పంచ్ కొప్పుల వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో ఎన్ని కావడంతో అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సర్పంచులకు తన ఎన్నికకు సహకరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కీ కృతజ్ఞతలు తెలియజేశారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు



# ప్రయాణికుల భద్రత నేర నియంత్రణ కోసం ఆర్పీఎఫ్ పోలీసుల కృషి

### ఆర్పీఎఫ్ ఐ జీ ఆరోమా సింగ్ ఠాకూర్

### మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో ఆర్పీఎఫ్ అవుట్ పోస్ట్ ప్రారంభం

**మిర్యాలగూడ, డిసెంబర్ 28,( ప్రజాజ్యోతి ):**

ప్రయాణికుల భద్రత,నేర నియంత్రణలో ఆర్పిఎఫ్ పోలీసులు కృషి చేస్తారని ఆర్ పి ఎఫ్ ఐజి అరోమా సింగ్ ఠాకూర్ అన్నారు.ఆదివారం గుంటూరు డివిజన్ పరిధిలోని నల్గొండ జిల్లా








మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్పిఎఫ్ ఔట్ పోస్ట్ ను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐజి అరోమా సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ రైల్వే స్టేషన్లలో,రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల భద్రత, నేర నియంత్రణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో ఇక్కడ కొంతమంది పోలీసు సిబ్బంది మాత్రమే ఉండే వారని కానీ స్టేషన్ యొక్క పరిధి పెరగడంతో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరాలను కట్టుదిట్టంగా అణిచివేసేందుకు స్టేషన్లో అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో ఏదైనా నేరం జరిగితే విచారణ కోసం స్థానిక పోలీసుల సహాయం తీసుకోవాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు విచారణ తామే చేసేలా అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎప్పటికప్పుడు కేసులను దర్యాప్తు చేసి సొమ్ములను రికవరీ చేసి అరెస్టు చేస్తున్నామన్నారు.ఆర్పిఎఫ్ పోలీసులు ప్రయాణికులకు మరింత సేవలు అందించాలని సూచించారు.రైల్వే స్టేషన్లలో, రైల్వే కోచ్ లలో సీసీ కెమెరాలను అమర్చి సురక్షిత ప్రయాణానికి కృషి చేస్తున్నామన్నారు. వివిధ నేరాలలో ఉన్న నేరస్తులను సాంకేతిక పరిజ్ఞాన ఆధారంగా నేరస్తుల కదలికలను గుర్తించి నేరనియంత్రణకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు.విధుల నిర్వహణ, కేసుల నమోదు, దర్యాప్తు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు డివిజన్ ఎ ఎస్ సి బి శైలేష్ కుమార్, నల్లగొండ ఇన్స్పెక్టర్ ఎం. సురేందర్ గౌడ్, మిర్యాలగూడ ఏఎస్ఐ బి. సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డికి సన్మానం

### టీపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి



**ఆలేరు డిసెంబర్ 28( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ ఉపసర్పంచిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన గొట్టం విజేందర్రెడ్డి ఎన్నిక కావడంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి ఆరే ప్రశాంత్, సాగర్ రెడ్డి, వనజ రెడ్డి, గాదె సోమిరెడ్డి, చింతకింది మురళి, నాగరాజు, సంపత్, సంతోష్, బండ పల్లి మహేష్, భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రత మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్

**ప్రజాజ్యోతి(డిసెంబర్ 29):**

బీబీనగర్ మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఈరోజు గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన "పచ్చదనం-పరిశుభ్రత మన ఊరు-మన బాధ్యత " కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్.గ్రామం పరిశుభ్రం ఉంటేనే ప్రజలు ఆరోగ్యంతో ఉంటారు అని అన్నారు.ఈ కార్యక్రమం చేపట్టిన యువకులను అభినందిస్తూ ప్రతి వారం గుడి, బడి , పార్క్ లని శుభ్రపరచి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి అని అన్నారు. ఈ







కార్యక్రమం లో ఉప సర్పంచ్ సిలివేరు కవిత మహేష్ ,వార్డ్ సభ్యులు తోరుపునూరి రవి గౌడ్ , న్యాలపట్ల అజయ్ గౌడ్,రక్తని పూర్ణిమ కుమార్ , కొమ్ము మంగమ్మ ,గ్రామ పెద్దలు రక్తని కృష్ణ ,అంబటి చంద్రయ్య , రక్తని మల్లేష్, కొమ్ము కృష్ణ, సిద్దగోని యాదగిరి , దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , బుయ్య బస్వయ్య, సిద్దగోని పాండు, కోర్ని పాండు ,గోలనకొండ నవీన్ ,రక్తని ఆంజనేయులు,మధు రాజు ,రవితేజ , మణికంఠ ,మహేందర్ ,రాము ,రాములు , దుర్గ, మహేష్, రాఘవాపూర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల రవిందర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

**ప్రజాజ్యోతి (డిసెంబర్ 29):**

బీబీనగర్ మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల రవిందర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బీబీనగర్ గ్రామపంచాయితి ఎన్నికలలో విజయం సాధించిన మున్నూరు కాపు వార్డు సభ్యులుతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజి ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,ఉపసర్పంచ్ గోలి నరసింహా రెడ్డి,వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవిందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, ఆకుల దివ్య సాయికుమార్, పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ మోయిన్ పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఆకుల నరసింగ్ రావు, సుక్క సుదర్శన్, పెంచికల శ్రీనివాస్, కటికం నరసింహ, ఆవుల నరసింహ, ఇప్ప రమేశ్, పెంచికల వెంకటేష్, ఆవుల జానకిరామ్, ఆవుల రాజారామ్, ఆవుల జగన్, ఉప్పలంచి బలరాజు, ఉప్పలంచి పోషయ్య, ఉపాలంచి రాము ,బరిశెట్టి మాహేందర్, ఆవుల కృష్ణ ,అకుల సత్యనారయణ, అకుల రమేశ్, ఆకుల రఘు, బీరం దశరథ, పెంచికల నాగరాజు, ఉప్పలంచి నరసింహ,ఆకుల కిషోర్, ఆకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు ..



# సొంత నిధులతో రోడ్డు మరమ్మతు

కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెంట్ సర్పంచ్ రాఘవేంద్ర
ఆలేరు డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టంగుటూరు నుండి సిరిపురం వెళ్లే



రోడ్డు పూర్తిగా కొట్టుకపోవడంతో టంగుటూరు , శారాజిపేట ,సిరిపురం, వందమంది రైతులు తమ బావుల వద్దకు వెళ్లాలంటే ఈ దారి గుండె వెళ్లాలి. కానీ రోడ్డు పూర్తిగా కొట్టుకపోవడంతో గమనించిన టంగుటూరు కాంటెస్ట్ సర్పంచ్ దూసరి రాఘవేంద్ర సుమారు 30000 రూపాయలు సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు చూపించారు. ఈ సందర్భంగా రైతులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు రాఘవేంద్ర కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 13వ వార్డ్ సమస్యలు పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి



ప్రజాజ్యోతి (డిసెంబర్ 29):

బీబీనగర్ పట్టణకేంద్రంలో 13వ వార్డ్ సమస్యలు పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజి మండల కోప్షన్ సభ్యులు ఎం.డి అక్బర్,సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి,వార్డ్ సభ్యులు, పిట్టల శ్యామల శ్రీనివాస్, మంగ అశోక్, నెల్లూట్ల శ్రీశైలం,మాజీ ఉపసర్పంచ్ ఎం.డి దస్తగిరి, గోలి సంతోష్ రెడ్డి, పంజాల లాలయ్య, పాముకుంట్ల రామానుజులు, ఆకుల రఘు, రామ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చింతలపాలెం డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) : ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ వెనక నుండి ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన విషాదకర సంఘటన చింతలపాలెం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎన్ సందీప్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చింతలపాలెం గ్రామానికి చెందిన బాణావత్ గాంధీ (55) తన ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పని పై మేళ్లచెరువు వెళ్తుండగా చింతలపాలెం నుండి మేళ్లచెరువు వెళ్తున్న టిప్పర్ (టీఎస్29టీ4359) ఓవర్ టేక్ చేసే క్రమంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో అదుపుతప్పి టిప్పర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు బాణావత్ వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.



## ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవం

నూతనకల్..డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :

హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మాలాధారణ స్వాముల ఇరుముడి మహోత్సవాన్ని మండల కేంద్రంలోని శ్రీ పార్వతిసమేత శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలకాలం నిత్య నియమావళితో దీక్షలు చేసి శబరిమల వెళ్లేందుకు ఆలయంలో వేకువ జాముననే ఆలయ పూజారి శ్రీరాం శర్మ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం ఇరుముడితో స్వామియే శరణం శరణం అయ్యప్ప అంటూ శబరిమల బయలుదేరి వెళ్లారు. గురుస్వామి నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాములు కొల్లు మహేందర్ రెడ్డి మద్ది సుధీర్ రెడ్డి భూరెడ్డి మధుకర్ రెడ్డి చేకూరి మౌనిష్ రెడ్డి తదితరులు శబరిమల తరలివెళ్లారు వెళ్లారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు శబరిమల బయలుదేరిన అయ్యప్ప స్వాములకు కుటుంబ సభ్యులు పూలమాలతో సత్కరించారు.



# గాంధీ పేరు బీజేపీ కి నచ్చడం లేదు.!

హాలియా,డిసెంబర్28(ప్రజా జ్యోతి)

అహింసా మార్గంలో ఉద్యమం చేపట్టి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ పేరు బీజేపీ పార్టీ కి నచ్చడం లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆరోపించారు.జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించి విబిజీ రాంజీ పేరుతో కొత్త చట్టం తీసుకువచ్చిందని ఆరోపిస్తూ హాలియా పట్టణంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ప్రధాన సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారుఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగించడం శోచనీయమన్నారు.దీంతో బీజేపీకి గాంధీ పై ఉన్న ద్వేషం బహిర్గమైందన్నారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ చింతల చంద్రారెడ్డి,జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,పాంపాటి శ్రీనివాసులు, మిట్టపల్లి వాసులు,పొదిలకృష్ణ, సర్పంచ్ మదన్ రెడ్డి,నేర్మటి వెంకట్ రెడ్డి,తక్కెళ్ళపల్లి సైదులు,గడ్డం రమణయ్య,వర్కాల శ్రీనివాస్ రెడ్డి,నామిని సుధాకర్,ఎడవల్లి రంజిత్, శ్రీనివాస్,యేసు రాజు, కొండల్,ఆనంద్,మహేష్ పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

చింతలపాలెం, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి): చింతలపాలెం మండల కేంద్రంలో భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణకు అంకితమై పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రైజింగ్ కాంగ్రెస్ గా బలోపేతమవుతున్న కాంగ్రెస్ పార్టీ 2029 ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, ఆయన ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. పేదలు, రైతులు, కార్మికులు, యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన పాలన



అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వేమూలూరి రంగచారి, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు లకావత్ సైదులు, కరణం హనుమయ్య, రాములు నాయక్, సకినాల తిరుపతిరావు, గుగులోత్ శ్రీను నాయక్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు హనిమిరెడ్డి, సీతారెడ్డి, రంగాచారి, శ్రీనివాసరెడ్డి, మలావత్ సామ్య, జానీమియా, శంకరాచారి, దొండపాటి వెంకటరెడ్డి, గంధం చంద్రయ్య, చింతలచెరువు కొండ, వాంకుడోత్ హుస్సేన్, రామకృష్ణారెడ్డి, రామిరెడ్డి, నరేందర్ రెడ్డి, సంతోష్, కృష్ణారెడ్డి, నాగాచారీ, హుస్సేన్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

నూతనకల్..డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :

ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని డిసిసి కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేసి మాట్లాడారు.దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని,తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని,ఆ దిశగానే నిరుపేదలకు ఇండ్ల పంపిణీ,రైతులకు రుణమాఫీ, రైతు భరోసా,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలనే లక్ష్యంతో ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పాండవుల లింగన్న, ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి,మరికంటి మధు,కందుకూరి శ్రీకాంత్,ఉప్పలయ్య,తొనుకునూరి సైదులు గౌడ్,భూరెడ్డి సంజీవరెడ్డి,ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి,బంటు బద్రి,మద్దెల సురేందర్,బద్దం ప్రశాంత్ రెడ్డి,మూడ్ శంకర్ నాయక్,కుంట చంద్రారెడ్డి, మేడిపల్లి అశోక్,మొగుళ్ళ వెంకన్న,నకిరకంటి మధు,మూడ్ మోహన్,కందుకూరి శ్రీకాంత్, దేవరకొండ సాయి,మరికంటి అశోక్,మూడ్ చందు, సానబోయిన శంకర్,గుగులోతు వెంకన్న,కాటేపల్లి దేవకుమార్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం

మునగాల, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):

మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోప్పుల జైపాల్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1885లో స్థాపితమైన కాంగ్రెస్ పార్టీ భారత దేశ



స్వాతంత్ర్య పోరాటంలోనే కాకుండా, భారత చరిత్రలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కాసర్ల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల జానకి రెడ్డి, కాసర్ల శ్రీనివాస్ (బోస్), చింతకాయల నాగరాజు, పనస శంకర్, సెట్టిగిరి, గుండు నాగేశ్వరరావు, మండవ శ్రీను (ఆర్.ఎం.పి), మండవ శ్రీను (గాలి మిషన్), జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, లంజపల్లి శ్రీనివాస్, గట్టు వెంకన్న, అక్కినపల్లి రవి పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో అన్నభీమోజు ఆచారి సేవలు గొప్పవి

'జనహృదయ నేత' పుస్తకావిష్కరణలో

- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

ఆచారి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ, డిసెంబర్ 28,( ప్రజాజ్యోతి ) : తొలిదశ తెలంగాణ ఉద్యమంలో అన్నభీమోజు ఆచారి(మదనా చారి) సేవలు చాలా గొప్పవని శాసనమండలి చైర్మన్ గుత్తా





సుఖేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మిర్యాలగూడలోని మినీ రవీంద్ర భారతిలో జరిగిన జనహృదయనేత అన్నభీమోజు ఆచారి పుస్తకావిష్కరణ సభకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్,ఎంసీ కోటిరెడ్డి లతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. అన్నభీమోజు ఆచారి రాజకీయ ప్రస్థానాన్ని పుస్తకరూపంలో ఆవిష్కరించి భావితరాలకు తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో జరిగిన దశలను తెలియజేసే అవకాశం రావడం సంతోషదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ ఆచారి ఆశయసాధన కోసం కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఆచార్లాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటును మిగిల్చిందన్నారు. నాయకుడు స్ఫూర్తితో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలన్నారు. అలాంటి నాయకుడి చరిత్రని,రాజకీయ ప్రస్థానాన్ని, పుస్తక రూపంలో ఆవిష్కరించి, భావి తరాలకు అందించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ స్పీకర్ మధుసూధనాచారి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, అన్నభీమోజు నాగార్జునాచారి, అన్నభీమోజు జితేందర్, శ్రీనివాసాచారి, గడగోజు శేఖర్, ముదిరెడ్డి నర్సిరెడ్డి తదితరులున్నారు.

# కోతులు కుక్కలను పట్టిస్తాం

ప్రజల ఇబ్బందులను తొలగిస్తాం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మరమ్మత్తులు చేసి రోగులకు వసతి కల్పిస్తాం

సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం గ్రామంలో కోతులు కుక్కల బెడద ఎక్కువైందని వాటి నుంచి ప్రజలను రక్షించడానికి ప్రయత్నిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి తెలిపారు. ఆదివారం పాలకవర్గ సభ్యుల సమావేశంలో కోతులను పట్టి బంధించే వారిని గ్రామపంచాయతీకి పిలిపించి మాట్లాడారు. త్వరలోనే కోతులు కుక్కలను పట్టి గ్రామానికి విముక్తి కల్పిస్తామని తెలిపారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న సమస్యలను పరిష్కరించి రోగులకు సౌకర్యాలు కల్పిస్తామని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి తెలిపారు. సమావేశంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు



మందుగుల బాలకృష్ణ, పందుల యాదగిరి, పట్నం బాలకృష్ణ, సురపల్లి వెంకటేష్, మహమ్మద్ అలీమా యూసఫ్, చిలువేరు రమాదేవి శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, సింగం బిక్షపతి పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శాపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

నార్కట్ పల్లి, డిసెంబర్ 28( ప్రజా జ్యోతి ): నార్కట్ పల్లి మండల పరిధిలోని శాపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నేటి 29 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. జనవరి 8 తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని ఆలయ అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 29న స్వామి వారు కొండ పైకి వెళ్లడం,30 ప్రబంధ పారాయణం,31న హనుమంతు సేవ, జనవరి 1న అంకురార్పణ,2న ధ్వజారోహణ,3న కళ్యాణ మహోత్సవం,4న అశ్వ వాహన సేవ,5న బలిహరం, నిత్య%ఎ% హోమాలు,6 దివ్య విమాన రథోత్సవం, దోపోత్సవం, 7న పుష్ప యాగము, ఏకాంత సేవ,8న శ్రీ స్వామి వారు గ్రామంలోకి వేంచేయుట, డోలోత్సవము కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టాలి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరున ఉన్న ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పథకాల పేర్లను మారుస్తూ నిధులను, కూలీలకు పని దినాలను తగ్గిస్తూ మార్పులు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు. వెంటనే ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరు చేర్చాలని యధావిధిగా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి నోముల మాధవరెడ్డి మండల నాయకులు ఉప్పల లింగస్వామి, దోనూరు జైపాల్ రెడ్డి, ఎండి నయూమ్ షరీఫ్ , సర్పంచు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ సర్పంచులు కొండ్రెడ్డి నరసింహ, సామల భాస్కర్, నాయకులు బొడ్డుపల్లి యాదయ్య, రాచకొండ లింగస్వామి, రాచకొండ రమేష్ ,గుదే మల్లేష్, సిలివేరు శంకర్, ఉప్పల నాగరాజు, బల్గూరి శివ, కొండ నవీన్, రాచకొండ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరమ్మత్తు పనులు ప్రారంభం

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెండింగ్ లో ఉన్న పనులను గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో వార్డు సభ్యులంతా వెళ్లి పరిశీలించి మరమత్తు పనులు చేపట్టారు. మరుగుదొడ్ల మరమ్మత్తు పనులను చేపట్టారు. రోగులకు నీటి వసతి కోసం 2000 లీటర్ల నీటి ట్యాంకును ఏర్పాటు చేశారు. కృష్ణ నీటి పైపులైను కు మరమ్మత్తులు చేసి నీటి వసతిని ప్రారంభించారు. ఆస్పత్రి లోని సమస్యలను తెలుసుకుంటూ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాంగ్రెస్ పాల్గొన్నారు.



# 7 వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**మట్టంపల్లి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

దళిత జాతి యువకుడు కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేసే వరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదు కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మఠంపల్లి మండలంలో చేపట్టిన రేలే నిరాహార దీక్షలు ఆదివారం తో ఏడవ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా మఠంపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాట్లాడుతూ కర్ల రాజేష్ చనిపోయి ఇన్ని రోజులు కావస్తున్న కోదాడ సిఐ ని సస్పెండ్ చేసి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని జిల్లా పోలీసు డిపార్ట్మెంట్ ఎందుకు సపోర్ట్ చేస్తుంది ఒక్కసారి సమాజానికి తెలియజేయాలి సురేష్ రెడ్డిపై అట్రాసిటీ కేసు చేసి సస్పెండ్ చేసేంతవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమనే ఇంకా బలోపేతం చేస్తామని తెలియజేసినారు.అల్లిపురం గ్రామ శాఖ కమిటీ వారు దీక్షలో



పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు,ఎంఎస్పి మండల అధ్యక్షులు కస్తాల వెంకటేశ్వర్లు,మండల ప్రధాన కార్యదర్శి మధు, ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షులు అనిల్,మండల నాయకులు రాజీవ్,నరేందర్,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గణేష్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి సుధాకర్,మల్లేష్,రమేష్ పాల్గొన్నారు.

# ఆగిన ఇందిరమ్మ ఇంటికి ఇటుక సహాయం

**పుట్టపాక ఉపసర్పంచ్ బండమీది కిరణ్ కుమార్**



**సంస్థాన్ నారాయణపురం,**

డిసెంబర్ 28, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో పిట్ట ముత్యాలు కు చెందిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ దశలో ఆగిపోయింది. ఆదివారం ఇంటిని పరిశీలించిన గ్రామ ఉపసర్పంచ్ బండమీది కిరణ్ కుమార్ ట్రాక్టర్ ఇటుకను అందించి ఇల్లు కట్టడానికి సహాయం చేశారు. దీనితో కుటుంబ సభ్యులు ఉప సర్పంచ్ కిరణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్ట కృష్ణ, గజం భద్రయ్య, బండమీది రాజు, సుక్క శంకరయ్య, గంజి సునీల్, పిట్ట సుధాకర్, చెరుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నభీమోజు ఆచారి చిరస్మణీయుడు

## - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

**మిర్యాలగూడ, డిసెంబర్ 28,( ప్రజాజ్యోతి ):**

తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, అన్న భీమోజు ఆచారి (



మదనాచారి) చిరస్మరణీయుడని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. ఆదివారం పట్టణం లోని మినీరవీంద్ర భారతి లో జరిగిన అన్నభీమోజు ఆచారి పై రాసిన"జనహృదయనేత" పుస్తకావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే తిప్పని విజయసింహారెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగామాట్లాడుతూ ఆచారి పై రాసిన పుస్తక




ఆవిష్కరణలో పాల్గొనడం వారి జీవిత చరిత్రను తెలుసుకునే అంశంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నన్నారు.1961 లో ఆర్మీ లో కొన్నాళ్ళు పనిచేసిన ఆచారి తొలిదశ తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితుడై తెలంగాణ విముక్తి కోసం 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని 9 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించారన్నారు. 1975లో మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికై రైతులకు మరియు రైతు కూలీల కష్టాలు తీర్చడంలో సఫలీకృతం అయ్యారన్నారు. ఆచారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోమాజీ శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి, అన్న భీమోజు నాగార్జున చారి,రచయితలు, కవులు,సామాజికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రెసోనెన్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో రెసో ఫాస్ట్ స్కాలర్‌షిప్ టెస్ట్

**ఐఐటి,నీట్ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):విద్యార్థులు టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ లోని రెసోనెన్స్ జూనియర్ కళాశాల సూర్యాపేట,యాదాద్రి భువనగిరి జిల్లాల డీజిఎం,ఎస్ఏఈ నాగిరెడ్డి తిరుమలరెడ్డి,ఆ కళాశాల జోనల్ హెడ్ ఈ.రాములు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో రెసోనెన్స్ జూనియర్ కళాశాల వారి రెసో ఫాస్ట్ స్కాలర్‌షిప్ టెస్ట్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కాలర్‌షిప్ టెస్ట్ కు విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చినట్లు తెలిపారు.ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు.టూ లెవెల్స్ ఎగ్జామ్,ఇంటర్వ్యూ ద్వారా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉచిత విద్యను అందించనున్నట్లు చెప్పారు.ఎంపీసీ, బైపీసీ కోర్సులతో పాటు జాతీయ స్థాయి పరీక్షలైన ఐఐటి జేఈఈ,నీట్ తో పాటు శాట్,ఐఈఎల్ టిఎస్ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణను అందిస్తున్నట్లు చెప్పారు.హైదరాబాదులోని వివిధ ప్రాంతాలలో రెసిడెన్షియల్ తో పాటు డే స్కాలర్ విధానంలో తమ కళాశాల బ్రాంచ్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇంటి వాతావరణాన్ని తలపించే విధంగా హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.తమ విద్యార్థులు అనేక జాతీయ స్థాయి ఎంట్రన్స్ టెస్ట్ లలో ఉత్తమ ర్యాంకులను సాధించినట్లు తెలిపారు.గత సంవత్సరం ప్రతి నలుగురిలో ముగ్గురు సీట్లు పొందినట్లు చెప్పారు.ఆఫ్ లైన్



స్కాలర్‌షిప్ టెస్ట్ కు హాజరు కాని విద్యార్థులు ఆన్ లైన్ విధానంలో పాల్గొనవచ్చని తెలిపారు.విద్యార్థులకు ఇంటర్,ఆ తర్వాత రాసే ఎంట్రెన్స్ టెస్టులు,పరీక్ష విధానం,మార్కులు,ఏ విధంగా ప్రిపేర్ కావాలనే అంశాలపై కెరియర్ మార్గదర్శన్ సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ కళాశాల అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడింది - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**మిర్యాలగూడ, డిసెంబర్ 28,( ప్రజాజ్యోతి ):**

ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహనీయులు స్థాపించిన కాంగ్రెస్ పార్టీ ఆలోచనలు విలువలు సమాజానికి మార్గదర్శకం అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, తలకొప్పుల సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ అజీమ్





**కోదాడ టౌన్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణం లోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ వెలిమినేటి సురేష్ గారు, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొమ్ము జోహార్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ప్రధాన పాత్రను పోషించాలని, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే ఎన్నికల విజయాలకు పునాది అని, కోదాడ నియోజకవర్గంలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఉత్తమ్, పద్మావతి రెడ్డి తోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్, మునగాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, మరియు చిలుకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మీనారాయణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాల్గొంటారా? వెంటనే వెళ్లిపోతారా?

**హైదరాబాద్,**

సోమవారం నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష కేసీఆర్ హాజరవనున్నారా? సభలో కృష్ణా జలాలపై జరిగే చర్చలో ఆయన పాల్గొంటారా? అంటే అవుననే చెబుతున్నారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తారు.. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగడతారు అని గులాబీ నేతలు చెబుతున్నారు. వాళ్లు చెప్పడమే కాదు.. కేసీఆర్ సైతం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి హైదరాబాద్‌కు పయనమయ్యారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు కేసీఆర్ హాజరవనున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం నాడు కేసీఆర్ ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. సోమవారం ఉదయం నందినగర్‌లోని తన నివాసం నుంచి అసెంబ్లీకి వెళతారు కేసీఆర్. మొదటి రోజు అసెంబ్లీ సమావేశానికి హాజరవుతారని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. కాగా, కేసీఆర్ ఇప్పటి వరకు రెండుసార్లు మాత్రమే అసెంబ్లీ సమావేశాలకు వచ్చారు. మొదటిసారి గవర్నర్ ప్రసంగానికి, రెండోసారి బడ్జెట్ ప్రసంగం సమయంలో మాత్రమే అసెంబ్లీకి వచ్చారు కేసీఆర్.

# వచ్చే ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు ప్రాధాన్యత ఇస్తాం

## ఆర్డీఆర్ చూపిన బాటలోనే యూత్ కాంగ్రెస్ కు అండగా ఉంటాం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):ఎంపీటీసీ,జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు ప్రాధాన్యత ఇస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని,వారు చూపిన బాటలోనే తాము కూడా జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ గుండెకాయ లాంటిదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేలా పని చేయాలని అన్నారు.అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ జిల్లా కమిటీతో పాటు నియోజకవర్గ, మండల కమిటీలను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తామన్నారు.తనను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ప్రతిపాదించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, తన గెలుపుకు విశేష కృషిచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా విజయం సాధించిన యూత్ కాంగ్రెస్ నాయకులను సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ లు ఏలిమినేటి సురేష్, రమ్య కృష్ణ, సునీల్ లతో కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య సుధీర్ రెడ్డి, కందుకూరి అంబేద్కర్, సోషల్ మీడియాలో ఇంచార్జ్ రామడుగు నవీన్ చారి, విజయ భాస్కర్, అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, జవీద్, పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినయ్, పవన్, సుదీర్, మండల అధ్యక్షులు వాలీ, అల్లేష్, శివ, సృజన్, సమీర్, గణేష్, మహేందర్,సాయి,నాగరాజు,చెంచల నిఖిల్ నాయుడు, లక్మణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):**

భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ లో పార్టీ పతాకాన్ని డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ అంటే ప్రజల కోసం పోరాటం,కాంగ్రెస్ అంటే అభివృద్ధి,సంక్షేమం,కాంగ్రెస్ అంటే ప్రజల భవిష్యత్ అని అన్నారు.దేశ స్వాతంత్ర్యానికి పునాది వేసి, సామాజిక న్యాయం, సమానత్వం,ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఏకైక పార్టీ అని అన్నారు.1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మందితో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు.దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు.దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు.ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములై కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు.50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. గాంధీ, నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. వేలాది మంది త్యాగం, వారి జైలు జీవితం వారి నిస్వార్థ సేవతోనే నేడు మనం స్వతంత్ర దేశంలో అన్ని హక్కులను అనుభవిస్తూ జీవిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు, పార్టీలోని నాయకులు కారణమన్నారు.సోనియాగాంధీ, పీవీ, మన్మోహన్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమించారని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన, తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైందన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకోవాలి

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నలగొండ టౌన్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి )**

సోలార్ విద్యుత్తును జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి



వెంకటరెడ్డి అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు వివేకానంద విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రూ జోన్ సోలార్ స్టోర్ ను ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలో సోలార్ స్టోర్ ను ప్రజలకు అందుబాటులో ప్రారంభించుకోవడం అర్చనీయమని అన్నారు సోలార్ వల్ల విద్యుత్ చాలా ఆదా చేయబడుతుందని ఖర్చు కూడా చాలా తక్కువ అవుతుందని అన్నారు.భవిష్యత్తులో కూడా సోలార్ యొక్క వినియోగం చాలా ఉంటుందని అన్నారు. స్టోర్ నిర్వాహకులు మంత్రిని సాల్వలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ జక్కుల,నల్గొండ జిల్లా డీలర్ చింతపల్లి కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, సర్పంచ్ లు పాప కంటి సైదులు, వెంకన్న యాదవ్,చింతపల్లి జానీ గోలి సైదులు,వేణు మేదరి శ్రీనివాస్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

# మర్రిగూడ లో మన గ్రోమోర్ సెంటర్ ఫెర్టిలైజర్ లైసెన్స్ ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ

మర్రిగూడ,డిసెంబర్,28(ప్రజాజ్యోతి):నిబంధనలకు విరుద్ధంగా యూరియా విక్రయాలు జరిపినందుకు గాను మర్రిగూడ మండలంలోని మన గ్రోమోర్ సెంటర్ ఫెర్టిలైజర్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ మునుగోడు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బి. వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. సదరు డీలర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్' ద్వారా స్లాట్ బుక్ చేసుకొనని రైతులకు నిబంధనలకు విరుద్ధంగా యూరియా విక్రయించినట్లు గుర్తించడం జరిగిందని, ఏ డి ఏ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ నెల 24న మర్రిగూడ మన గ్రోమర్ డీలర్ 19.98 మెట్రిక్ టన్నుల (444 బస్తాలు) యూరియాను పొందడం జరిగిందని, దానిని ఈ నెల 25 ,26 లలో అనధికారికంగా స్లాట్ బుక్ చేసుకోనని రైతులకు విక్రయించారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.యూరియా కై ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న రైతులు ఈ నెల 27న ఎరువుల దుకాణానికి రాగా, అక్కడ స్టాక్ లేకపోవడంతో మండల కేంద్రంలో తీవ్ర గందరగోళం నెలకొందని,దీనిని దృష్టిలో ఉంచుకొని ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్-1985' లోని క్లాజ్ 31 ప్రకారం, సదరు డీలర్ లైసెన్స్ ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో ఏ డి ఏ పేర్కొన్నారు. ఎరువుల విషయంలో నిబంధనలు అతిక్రమించే ఏ ఎరువుల డీలర్ పైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవ చేస్తా

**సోనియా గాంధీది త్యాగాల కుటుంబం**

**ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర**

**కెసిఆర్ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడు**

**నీ కూతురు అడిగిన దోచుకున్న సొమ్ముకు లెక్కలు చెప్పు**

**నల్లగొండ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**





పదవి ఉన్నా లేకున్నా తన ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తానని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల నుంచి శివాజీ నగర్, రామగిరి, బస్టాండ్, ప్రకాశం బజార్ మీదుగా క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన




సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని అన్నారు. తనను 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నల్గొండ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. పదవిలో ఉన్నన్ని రోజులు కేసీఆర్ అల్లుడు,కొడుకు ప్రజల సొమ్మును దోచుకు తిన్నారని విమర్శించారు. అవినీతిని ప్రశ్నించిన సొంత కూతురిని బయటకు వెళ్ళగొట్టారని అన్నారు. కల్వకుంట్ల కవిత అడిగిన దోచుకున్న వేలకోట్ల సొమ్ముకు కెసిఆర్ లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే దేశంలో అనేక ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ తో పాటు అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాడని తెలిపారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బ్యాంకులను జాతీయ చేయడంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారని తెలిపారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశానికి సాంకేతికతను పరిచయం చేశాడని పేర్కొన్నారు. సోనియా గాంధీ ది త్యాగాల కుటుంబమని అన్నారు. రాజీవ్ గాంధీ చనిపోయిన సమయంలో, మరో రెండు సార్లు ప్రధానిగా సోనియా గాంధీకి అవకాశం వచ్చిన తీసుకోలేదని అన్నారు. ఆర్థికవేత్తలైన పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లకు అవకాశం కల్పించారని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసం సోనియా గాంధీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా పేదలకు 100 పని కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు.అందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరును తొలగించిందని ధ్వజమెత్తారు. జనవరి 5 నుంచి రాహుల్ గాంధీ నాయకత్వంలో దీనిపై ఉద్యమం కొనసాగుతుందని దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. దేశంలో బిజెపి మతతత్వ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని అన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నల్లగొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోనడం జరుగుతుందని తెలిపారు. వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీతో నలగొండ పట్టణం పార్టీ శ్రేణులతో కిక్కిరిసింది. నల్గొండ నియోజకవర్గంలో నుంచి పార్టీ శ్రేణులంతా వేలాదిగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ఖాన్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరబోయిన బిక్షం యాదవ్, ఆర్టిఏ మెంబర్ కుసుకుంట రాజిరెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్, బద్దం సుధీర్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పొగాకుల సతీష్, కట్ట బోయిన పవన్ తదితరులు పాల్గొన్నారు.

